22 ఏళ్లకే డాక్టరేట్.. నైనా జైశ్వాల్ రికార్డు


ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న నైనా జైశ్వాల్

బర్కత్‌పుర, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 22 ఏళ్ల వయస్సులో డాక్టరేట్ అందుకున్న తొలి భారతీయురాలిగా నగరంలోని కాచిగూడకు చెందిన, టేబుల్ టెన్నిస్ అంతర్జాతీయ క్రీడాకారిణి నైనా జైశ్వాల్ రికార్డు నెలకొల్పారు. మైక్రో ఫైనాన్స్ ఇన్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు గాను నైనా జైశ్వాల్ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో గల ఆదినన్నయ్య యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా నైనా జైశ్వాల్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. చిన్న వయస్సులో పీహెచ్‌డీ పూర్తి చేయడం, గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడం సంతోషంగా ఉందని నైనా జైశ్వాల్ అన్నారు.


పద్మశ్రీ ఉమామహేశ్వరి దంపతులను సత్కరిస్తున్న అతిథులు

పద్మశ్రీ ఉమామహేశ్వరికి ఘన సత్కారం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సంస్కృతంలో హరికథ చెప్పగలిగే ఒకే ఒక్క భాగవతారిణి దాలిపర్తి ఉమా మహేశ్వరిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం ప్రణవ్ కూచిపూడి నృత్య శిక్షణాలయం ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు ప్రకటిత భాగవతారిణి డి.ఉమామహేశ్వరికి అభినందన సత్కారం చేశారు. పలువురు నృత్య కళాకారులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా బుర్రా వెంకటేశం హాజరై మాట్లాడారు. హరికథకు తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.పద్మజారెడ్డి, కళాకృష్ణ, డా.పసుమర్తి రామలింగశాస్త్రి, డా.కోట్ల హనుమంతరావు, డా.భాగవతుల సేతూరామ్, డా.వనజా ఉదయ్, రమాదేవి, అంజుబాబు, డా.మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.


పురస్కారగ్రహీతల్ని సత్కరిస్తున్న అతిథులు

'అక్కినేని' పురస్కారాల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సినీ జీవితంలోనే కాకుండా నిజ జీవితంలో కూడా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు అని ఏపీ పాఠశాల నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. గురువారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువ కళావాహిని ఆధ్వర్యంలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.వి.నారాయణ రావు, ఆర్.ప్రసన్నరాణి, జెన్నిలకు ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వరరావు పురస్కారగ్రహీతల్ని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సారిపల్లి కొండలరావు, కె.వి.కృష్ణకుమారి, రామసత్యనారాయణ, ఎస్.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నిర్వహించండి..!

● హైకోర్టులో బీజేపీ కార్పొరేటర్ పిటిషన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్టు మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. పాలకమండలి ఎన్నికై మూడేళ్లు కావస్తోందని.. ఇప్పటి వరకు 30 గంటలు కూడా ప్రజాసమస్యలపై చర్చ జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏడు సమావేశాలు మాత్రమే జరిగాయని, ఎజెండా, సభ్యుల ప్రశ్నలపై పూర్తిస్థాయి చర్చ జరిగిన దాఖలాలు లేవన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టసభలు కోర్టు ఆదేశాల ద్వారా నడపాల్సి రావడం దౌర్భాగ్యమని ఆయన పేర్కొన్నారు.

పైసలివ్వక ఆగిన పనులు..

(5వ పేజీ తరువాయి)

ఉన్నారు. అయితే, ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి నిర్దిష్ట కారణాలను రైల్వే అధికారులు నూతన ప్రభుత్వం దృష్టికి ఇంకా తీసుకుపోలేదని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా అందితే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తవుతాయని రైల్వే అధికారులు అనధికారికంగా స్పష్టం చేస్తున్నారు.

యాదాద్రి ప్రతిపాదనలకు బ్రేక్

ఎంఎంటీఎస్ రెండోదశలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో పాటు యాదాద్రి వరకు పొడిగింపు విషయమై ఓకే చెప్పకపోవడంతో పనులకు బ్రేక్ పడినట్టు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలకు రైల్వే శాఖ ఆమోదం తెలుపుతూ ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రెండో దశను పొడిగించడానికి అంగీకరించింది. మొదట్లో రూ.350 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఆ తర్వాత అంచనా వ్యయం పెరిగింది. ప్రాజెక్టులో భాగంగా ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు కొత్తగా నిర్మించవలసిన స్టేషన్లు, ఇప్పటికే ఉన్న స్టేషన్లను అభివృద్ధి చేయడం, ట్రాక్ నిర్మాణం తదితర పనుల కోసం రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖిత పూర్వక అంగీకారం రాలేదని తెలిసింది. దాంతో ప్రస్తుతానికి ఈ ప్రతిపాదలకు బ్రేక్ పడినట్టు సాక్షాత్తూ రైల్వే జీఎం వెల్లడించారు.

సివరేజీ నిర్వహణ బంద్

(5వ పేజీ తరువాయి)

నేపథ్యంలో మరో రెండు నెలల పాటు కొనసాగించారు. నవంబర్, డిసెంబర్, జనవరి నెలకు వాహనాల బిల్లులను పెండింగ్ పెడుతూ అధికారులు వచ్చారు. సంస్థలో ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా వాయిదా వేస్తూ వచ్చారు.

కొత్త ఎస్ఎస్ఆర్ ప్రకారమే చెల్లించాలి..

దళితబంధు పథకంలో భాగంగా మూడు నెలల క్రితం 160 వరకు సిల్ట్ కార్టింగ్ (పూడికతీత వ్యర్థాల రవాణా) వాహనాలను ప్రవేశ పెట్టారు. దీంతో ఒక్కో జెట్టింగ్, మినీ ఎయిర్ టెక్ వాహనానికి రూ.40వేలు తగ్గిస్తామని, పూడిక తీత వ్యర్థాల రవాణా చేయొద్దని వాటర్ బోర్డు అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో జరిగిన చర్చల్లో 2010లో జరిగిన ఒప్పంద ప్రకారమే బిల్లులు ఇస్తామని జలమండలి, కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లులు చెల్లించాలని సీవర్ క్లీనింగ్ మెషిన్స్ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే వారు వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. బిల్లులు చెల్లించే వరకూ పూడిక తీత పనులు చేపట్టబోమని, బిల్లులో కోతలు పెడితే కుదరదని సీవర్ క్లీనింగ్ మెషిన్స్ ఓనర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. మొత్తంగా కొన్నిచోట్ల పూడికతీత పనులపై వీరి ప్రభావం పడుతోంది. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు విధుల్లోకి చేరబోమని అసోసియేషన్ నేతలు స్పష్టంగా చెబుతుండగా.. అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఒక్కరోజు సివరేజీ నిర్వహణ సక్రమంగా లేకుంటే రోడ్లు అధ్వానంగా మారతాయి. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు తమ వాహనాలు విధుల్లో చేరవని అసోసియేషన్ నేతలు గౌస్, శ్రీధర్, విజయ్ కుమార్, చింతల రాజలింగం, కల్పన, వేణుగోపాల్, నరేష్ ప్రకటించారు.

కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం

● మధ్య తరగతి, సామాన్యులకు మేలు

● మధ్యంతర బడ్జెట్‌పై నగర వాసుల స్పందన

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మధ్యంతర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యతరగతి, సామాన్యులకు మేలు చేసేలా ఉన్నా అవి ఎప్పుడూ కార్యరూపం దాల్చుతాయో చెప్పలేకపోవడంపై నగరవాసులు పెదవి విరుస్తున్నారు. బస్తీలో ఉంటున్న వారికి, ఇళ్లు అద్దెకు తీసుకొని ఉంటున్న వారికి హౌసింగ్ స్కీమ్‌ను తీసుకువస్తున్నట్టు కేంద్రం ప్రకటించింది. అంతే కాదు బియ్యం ధరను కూడా 29 రూపాయలుగా నిర్ణయించి కేంద్రమే మార్కెటింగ్ చేయనున్నట్టు ప్రకటించారు. ఇది మధ్యతరగతికి ఊరట కలిగించే విషయమే. అయితే మహిళలు ఇష్టపడే బంగారంపై సుంకం విషయం మాత్రం కేంద్రం దాటవేసే ధోరణితో వ్యవహరించింది. రైతులకు మేలు చేసేలా బడ్జెట్ ఉన్నట్టు కొందరు అభిప్రాయపడుతున్నారు. బడ్జెట్ గురించి విశ్లేషిస్తే కొంచెం కష్టం, కొంచెం ఇష్టమనే నగర వాసులు అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లోనే...

- బంజారాహిల్స్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి)

పేద ప్రజలకు ప్రయోజనం చేకూరలేదు



పేద ప్రజలకు కేంద్రం భరోసా కల్పించలేకపోయింది. బడ్జెట్‌లో పేద వారి సంక్షేమం కోసం పెద్దగా నిర్ణయాలు తీసుకోలేదు. వైద్య, ఆరోగ్యానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం పేద రిక నిర్మూలనకు కావాల్సిన సంస్కరణలను పరిగణలోకి తీసుకోలేదు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు అంటూ ఎన్నికల హామీ మాదిరి చెప్పింది. కాని ఇది ఆచరణలో ఎలా సాధ్యమనే విషయం చెప్పి ఉంటే పేదలకు భోరోసా కలిగేది.

- సుధాకర్, అసిస్టెంట్ డైరెక్టర్

గృహ విధానంతో మేలు



మధ్య తరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో ఎంతో మేలు జరుగుతుంది. బస్తీల్లో, అద్దె ఇళ్లల్లో ఉండే వారికోసం సొంతింటి కల సాకారం కావడానికి ఎంతోమందికి ఉపయోగపడుతుంది. పీఎం అవాస్ యోజన కింద 2కోట్ల మందికి ఇళ్లను నిర్మించి పేదలకు అందచేయటం ఎంతో సంతోషకరం.

-లింగంపల్లి నర్సింగరావు వ్యాపారి

మహిళా శక్తి పుంజుకుంది



పదేళ్ల బీజేపీ పాలనలో మహిళలు సాధికారత వృద్ధి బాగా నమోదయింది. ఉన్నత చదువులు చదువుతున్న మహిళల సంఖ్య పదేళ్లలో 28శాతం పెరగడం ఎంతో సంతోషంగా ఉంది. ట్రిపుల్ తలాక్, పార్లమెంట్‌లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, పీఎం అవాస యోజన కింద గ్రామీణ ప్రాంతాల్లో 70శాతం మహిళలకు కేటాయించడం, మహిళలకు ప్రాధాన్యత సంతరించుకుంది.

-ఆకుల మంజుల, గృహిణి, బీ.కే.గూడా

అరెస్ట్ చేయకుండా అడ్డుకోండి

●ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన పంజాగుట్ట సీఐ దుర్గారావు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రజాభవన్ వద్ద ర్యాష్ డ్రైవింగ్ కేసులో పోలీసులు తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ సస్పెండ్ అయిన పంజాగుట్ట సీఐ దుర్గారావు హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ప్రజాభవన్ వద్ద బారికేడ్లను ఢీకొట్టిన వ్యవహారంలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకు సోహెల్‌ను తప్పించాడని.. దర్యాప్తులో ఉదాసీనంగా వ్యవహరించాడనే ఆరోపణలతో సీఐ దుర్గారావును సస్పెండ్ చేయడంతోపాటు ఈ కేసులో ఏ-11గా చేర్చారు. సోహెల్‌ను తప్పించేందుకు సహాయం చేసిన ఏ-12 (నిజామాబాద్ ఇన్‌స్పెక్టర్) ను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారని.. తనను సైతం అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్ కేసు దర్యాప్తు పూర్తికాకముందే మీడియా, రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఒత్తిడి నుంచి బయటపడేందుకు ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులను సైతం నిందితులుగా చేర్చారని.. తనపై పెట్టిన సెక్షన్‌లు ఒక్కటి కూడా తనకు వర్తించవని పేర్కొన్నారు. కేసు సంచలనం కావడంతో నిందితులకు బెయిల్ రాకుండా తీవ్రమైన సెక్షన్‌లు పెట్టారని.. చట్టాన్ని గౌరవించే ప్రభుత్వ ఉద్యోగిగా తాను దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని.. ఈ మేరకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ పిటిషన్ త్వరలో హైకోర్టు ఎదుట విచారణకు రానుంది.


శ్రీ ధ్యానాంజనేయస్వామి దేవాలయం ట్రస్ట్ సభ్యులు సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని కలిసి స్వామివారి ప్రసాదం, వస్త్రాలు సమర్పించి ఆశీర్వచనాలను అందజేశారు. ఆలయంలో అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు

జ్యోతిబాపూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్ఠించాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ ఉద్యమిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ చేసిన విమర్శలను బీసీ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. విగ్రహం ఏర్పాటు చేస్తారా లేదా అని చెప్పకుండా విమర్శలు చేయడం తగదని, విమర్శలు చేస్తే చూస్తూ ఊర్కోమని ఆయా సంఘాల, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు హెచ్చరించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఫ్రంట్ నాయకులు రాజారామ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ డా. ఎల్లల దత్తాత్రేయ, తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

మోతినగర్ ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మద్యానికి, చెడు వ్యసనాలకు బానిసలై చిన్న వయసులోనే చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను గురువారం మాదాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం వాహన తనిఖీల్లో భాగంగా వచ్చిన పక్కా సమాచారంతో సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా గతంలో వారు చేసిన చోరీలు వెలుగులోకి వచ్చాయి. నగరానికి చెందిన నరాలశెట్టి జై సూర్య వాసంశెట్టి మణికంఠ, కొటికలపూడి సతీష్‌లు ఆఫీస్ బాయ్, కార్ డ్రైవర్, ఎలక్ట్రిషన్ వంటి చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నారు, నెలరోజుల వ్యవధిలో మాదాపూర్, మధురనగర్, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆరు ద్విచక్ర వాహనాలు చోరీ చేశారు. చోరీ చేసిన వాహనాలను నిందితుల నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు విషయంలో ప్రతిభ కనబరిచిన మాదాపూర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ విజయ్, వారి సిబ్బందిని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాదాపూర్ పి. శ్రీనివాస్ అభినందించడంతోపాటు రివార్డ్ ప్రకటించారు.

పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బండారి శోభన్

పంజాగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు ఎట్టకేలకు ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఇటీవల ఇన్‌స్పెక్టర్‌ల బదిలీలు జరగడంతో 2007 బ్యాచుకు చెందిన ఇన్స్పెక్టర్ బండారి శోభన్‌ను పంజాగుట్టకు బదిలీ చేశారు. గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. 2014 దాకా సైబరాబాద్ కమిషనరేట్‌లో విధులను నిర్వహించి ఆ తర్వాత నిజామాబాద్‌కి బదిలీపై వెళ్లి విధులు నిర్వహించారు.

ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖర్ బాధ్యతలు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ కొత్త ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖర్ బాధ్యతలను స్వీకరించారు. ఈ స్థానంలో ఇప్పటివరకు విధులు నిర్వహించిన బాలగోపాల్ స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు. గురువారం బాలగోపాల్ విధులనుండి రిలీవ్ కాగా కొత్త ఇన్‌స్పెక్టర్‌గా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు.


రహ్మత్‌నగర్ మహిళా అధ్యక్షురాలుగా నియమితులైన అండాళును సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

డివిజన్ మహిళా అధ్యక్షురాలు అండాళుకు సన్మానం

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రహ్మత్‌నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా పూస అండాళు నియమితులయ్యారు. ఈ మేరకు సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పి.కవితలు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గురువారం కాంగ్రెస్ నగర కార్యదర్శి భవానీ శంకర్ తన కార్యాలంలో కొత్తగా అధ్యక్షురాలుగా నియమితులైన పూస అండాళును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేపి జ్ఞానేశ్వర్, గ్యార నాగరాజు, మేఘన పద్మ, సువర్ణ, జాఫర్ హుస్సేన్, సాయి, అరుణ్‌గౌడ్, యాదగిరి, బెన్‌హర్, శివ పాల్గొన్నారు.

మహేష్‌రెడ్డికి చాంపియన్స్ ఆఫ్ చేంజ్ అవార్డు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త ఎ.మహేష్‌రెడ్డి ఛాంపియన్స్ ఆఫ్ చేంజ్-2024 అవార్డు అందుకున్నారు. మంగళవారం ముంబైలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో మహేష్‌రెడ్డి విశ్రాంత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బాలకృష్ణన్ చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకున్నారు. గురువారం లక్డీకాపూల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. మైనింగ్ వ్యాపారం చేసే తాను అటు ఆధ్యాత్మిక, ఇటు సామాజిక కార్యక్రమాల కోసం చేసిన కృషికి ఈ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

రేపు బేగంపేట తాజ్ వివంతాలో

యూఎస్ఏ, కెనడా స్టడీ ఎక్స్‌పో-2024..

పంజాగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అమెరికా, కెనడా దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థిని, విద్యార్థుల కోసం ఈ నెల 3న బేగంపేటలోని తాజ్ వివంతా హోటల్‌లో ఉచితంగా యూఎస్ఏ, కెనడా స్టడీ ఎక్స్‌పో-2024 పేరుతో మాసివ్ ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని గ్లోబల్ ట్రీ కెరీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు సుభాకర్ ఆలపాటి గురువారం తెలిపారు. వివరాలకు 8297900333, 8142825825 సంప్రదించవచ్చునన్నారు.

వివాహిత ఆత్మహత్య

అమీర్‌పేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో జ్యోతి(31) అనే వివాహిత మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీజేజేఆర్‌నగర్-2లో బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. గంటబోయిన కృష్ణ, జ్యోతిలకు 13సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరిద్దరు కలిసి అద్దె రూంలో ఉంటున్నారు. జ్యోతి ఇళ్లల్లో పనిచేస్తుండగా కృష్ణ మాత్రం ఏ పని చేయకుండా తిరుగుతున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. కృష్ణ ఇంట్లో పూజా కార్యక్రమం ఉండడంతో అతని సోదరుడు భార్యా పిల్లలతో కలిసి రెండు రోజుల క్రితం వచ్చి బుధవారం ఉదయం వెళ్లిపోయారు. పనులకు వెళ్లి వచ్చిన జ్యోతి భర్తతో గొడవపడింది. సాయం త్రం 7గంటల ప్రాంతంలో ర్యాపిడో నడిపిస్తానని కృష్ణ ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కాగా సుమారు రాత్రి 11గంటల ప్రాంతం లో రూంలో నుంచి భారీ శబ్దం రావడం గమనించిన ఇంటి యజమాని సుధాకర్ వెళ్లి కిటికీలోంచి చూడగా జ్యోతి ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. దీంతో ఇరుగుపొరుగు సహకారంతో తలుపులు పగులగొట్టి జ్యోతిని కిందకు దించి 108కి సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన 108 సిబ్బంది జ్యోతిని పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వెంటనే ఇంటి యజమాని ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంను రప్పించి విచారణ ప్రారంభించారు. కేసు నమోదు చేసిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా తన బావ నిత్యం వేధిస్తుండడం వల్లే తన సోదరి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసుల ముందు మృతురాలి సోదరుడు వాపోయారు.



అసెంబ్లీ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, దాసోజు శ్రావణ్ కుమార్


నర్సరీలో పూల మొక్కలను పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

గ్రాండ్ నర్సరీ మేళాలో సందడి

● ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన రకరకాల మొక్కలు, వాటిని పెంచేందుకు అవసరమయ్యే పరికరాలు, సేంద్రీయ ఎరువులు, అన్ని రకాల వస్తువులతో కూడిన గ్రాండ్ నర్సరీ మేళా పీపుల్స్ ప్లాజాలో ప్రారంభమయ్యింది. గురువారం ఆలిండియా హార్టికల్చర్ అండ్ అగ్రికల్చర్ మేళా పేరిట ముస్తాబైన ఈ ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రారంభించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. పట్టణాల్లో పచ్చదనం ప్రేమికులు ఎంతో మంది ఉన్నారని, తమ ఇళ్లలో గార్డెన్‌లో ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి చూపేవారి కోసం ఈ మేళా ఎంతో సహాయపడుతుందన్నారు.


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

బీసీ కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

పంజాగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బీసీ కులగణనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణలో సమగ్ర కులగణన సాధన కోసం బీసీ మేధావులు, విద్యావంతులు, కుల సంఘాల పాత్ర అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. కులగణన జరిగితేనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని రాహుల్ గాంధీ చెప్పారన్నారు. ఈ సమావేశంలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బీఎస్ రాములు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, చిన్న శ్రీశైలం యాదవ్, కొండల్ రావు, ప్రొఫెసర్ బాగయ్య, బండి సాయన్న, తదితరులు మాట్లాడారు.

కారు, ఆటో ఢీ

అమీర్‌పేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డివిజన్ ధరంకరం రోడ్డులోని జీహెచ్‌ఎంసీ గ్రౌండ్ సమీపంలో గురువారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో కారు, ఆటో ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ పప్పుకుమార్, కారు డ్రైవర్ సనిల్‌రాజ్ చౌహాన్‌లతో పాటు మాణిక్యాల దేవి అనే మహిళా ప్యాసింజర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎస్ఐ రవిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. జీహెచ్‌ఎంసీ గ్రౌండ్ మీదుగా టాటా సీయేల్ కారు లాల్‌బంగ్లా వైపు వెళ్తున్న సమయంలో వెనుక నుంచి అంబులెన్స్ వస్తుండడంతో డ్రైవర్ పక్కకు జరిగి దారిచ్చారు. అంబులెన్స్ వెళ్లిన తర్వాత ముందుకుపోయే క్రమంలో బ్రేక్‌పై ఉన్న తన కాలు షూ ముందుకు జారింది. దీంతో బ్రేక్ పడకపోవడంతో హ్యాండ్‌బ్రేక్ వేసాడు. దీంతో కారు ఒక్కసారిగా అడ్డం తిరిగి ఎదురుగా వస్తున్న ప్యాసింజర్ ఆటో కారు ముందు భాగాన్ని ఢీ కొంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ పప్పుకుమార్, కారు డ్రైవర్ సనిల్‌రాజ్ చౌహాన్‌లతో పాటు మాణిక్యాల దేవి అనే మహిళా ప్యాసింజర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ ముగ్గురిని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఆటో డ్రైవర్ సోదరుని ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసారు.

అవయవదానం


తిరుమలాచారి (ఫైల్)

సనత్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్‌గా మారిన వ్యక్తి నుంచి కుటుంబ సభ్యుల అనుమతితో జీవన్‌దాన్ సభ్యులు అవయవాలను సేకరించారు. మంచిర్యాల మున్నంబట్టివాడకు చెందిన తిరుమలాచారి ముల్కోజు (43) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య రజితతో పాటు ఇద్దరు పిల్లలున్నారు. జనవరి 25న పని ప్రదేశంలో మొదటి అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు పడిపోయాడు. కుటుంబ సభ్యులు ముందుగా మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజుల పాటు చికిత్స అందించినా స్పందించకపోవడంతో వైద్యులు అతడిని బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ సభ్యులు తిరుమలాచారి కుటుంబ సభ్యులకు అవయవదానం గురించి అవగాహన కల్పించి, అవయవదానం కోసం ఒప్పించారు. 2 కిడ్నీలు, లివర్, గుండె, ఊపిరితిత్తి, 2 కార్నియాలను సేకరించారు.

22 ఏళ్లకే డాక్టరేట్.. నైనా జైశ్వాల్ రికార్డు



ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకుంటున్న నైనా జైశ్వాల్

బర్కత్‌పుర, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): 22 ఏళ్ల వయస్సులో డాక్టరేట్ అందుకున్న తొలి భారతీయురాలిగా నగరంలోని కాచిగూడకు చెందిన, టేబుల్ టెన్నిస్ అంతర్జాతీయ క్రీడాకారిణి నైనా జైశ్వాల్ రికార్డు నెలకొల్పారు. మైక్రో ఫైనాన్స్ ఇన్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ అనే అంశంపై పరిశోధనలు చేసినందుకు గాను నైనా జైశ్వాల్ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో గల ఆదినన్నయ్య యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. ఈ మేరకు బుధవారం యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా నైనా జైశ్వాల్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. చిన్న వయస్సులో పీహెచ్‌డీ పూర్తి చేయడం, గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా తీసుకోవడం సంతోషంగా ఉందని నైనా జైశ్వాల్ అన్నారు.



పద్మశ్రీ ఉమామహేశ్వరి దంపతులను సత్కరిస్తున్న అతిథులు

పద్మశ్రీ ఉమామహేశ్వరికి ఘన సత్కారం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సంస్కృతంలో హరికథ చెప్పగలిగే ఒకే ఒక్క భాగవతారిణి దాలిపర్తి ఉమా మహేశ్వరిని కేంద్ర ప్రభుత్వం గుర్తించి ప్రతిష్టాత్మక పద్మశ్రీ పురస్కారం ప్రకటించడం అభినందనీయమని తెలంగాణ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం అన్నారు. గురువారం ప్రణవ్ కూచిపూడి నృత్య శిక్షణాలయం ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు ప్రకటిత భాగవతారిణి డి.ఉమామహేశ్వరికి అభినందన సత్కారం చేశారు. పలువురు నృత్య కళాకారులు పాల్గొని ఆమెను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా బుర్రా వెంకటేశం హాజరై మాట్లాడారు. హరికథకు తగిన ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా.పద్మజారెడ్డి, కళాకృష్ణ, డా.పసుమర్తి రామలింగశాస్త్రి, డా.కోట్ల హనుమంతరావు, డా.భాగవతుల సేతూరామ్, డా.వనజా ఉదయ్, రమాదేవి, అంజుబాబు, డా.మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారగ్రహీతల్ని సత్కరిస్తున్న అతిథులు

'అక్కినేని' పురస్కారాల ప్రదానోత్సవం

రవీంద్రభారతి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సినీ జీవితంలోనే కాకుండా నిజ జీవితంలో కూడా ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అక్కినేని నాగేశ్వరరావు అని ఏపీ పాఠశాల నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ ఛైర్మన్ ఎ.రామలింగేశ్వరరావు అన్నారు. గురువారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో సారిపల్లి కొండలరావు సారథ్యంలో యువకళావాహిని ఆధ్వర్యంలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అభినయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.వి.నారాయణరావు, ఆర్.ప్రసన్నరాణి, జెన్నిలకు ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జస్టిస్ రామలింగేశ్వరరావు పురస్కారగ్రహీతల్ని సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సారిపల్లి కొండలరావు, కె.వి.కృష్ణకుమారి, రామసత్యనారాయణ, ఎస్.వి.రామారావు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నిర్వహించండి..!

● హైకోర్టులో బీజేపీ కార్పొరేటర్ పిటిషన్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ఆదేశాలు జారీ చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్టు మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్ తెలిపారు. పాలకమండలి ఎన్నికై మూడేళ్లు కావస్తోందని.. ఇప్పటి వరకు 30 గంటలు కూడా ప్రజాసమస్యలపై చర్చ జరగలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఏడు సమావేశాలు మాత్రమే జరిగాయని, ఎజెండా, సభ్యుల ప్రశ్నలపై పూర్తిస్థాయి చర్చ జరిగిన దాఖలాలు లేవన్నారు. ప్రజాస్వామ్య దేశంలో చట్టసభలు కోర్టు ఆదేశాల ద్వారా నడపాల్సి రావడం దౌర్భాగ్యమని ఆయన పేర్కొన్నారు.

పైసలివ్వక ఆగిన పనులు..

(5వ పేజీ తరువాయి)

ఉన్నారు. అయితే, ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి నిర్దిష్ట కారణాలను రైల్వే అధికారులు నూతన ప్రభుత్వం దృష్టికి ఇంకా తీసుకుపోలేదని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా అందితే పనులు యుద్ధప్రాతిపదికన పూర్తవుతాయని రైల్వే అధికారులు అనధికారికంగా స్పష్టం చేస్తున్నారు.

యాదాద్రి ప్రతిపాదనలకు బ్రేక్

ఎంఎంటీఎస్ రెండోదశలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడంతో పాటు యాదాద్రి వరకు పొడిగింపు విషయమై ఓకే చెప్పకపోవడంతో పనులకు బ్రేక్ పడినట్టు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలకు రైల్వే శాఖ ఆమోదం తెలుపుతూ ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రెండో దశను పొడిగించడానికి అంగీకరించింది. మొదట్లో రూ.350 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఆ తర్వాత అంచనా వ్యయం పెరిగింది. ప్రాజెక్టులో భాగంగా ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు కొత్తగా నిర్మించవలసిన స్టేషన్లు, ఇప్పటికే ఉన్న స్టేషన్లను అభివృద్ధి చేయడం, ట్రాక్ నిర్మాణం తదితర పనుల కోసం రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే, ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి లిఖిత పూర్వక అంగీకారం రాలేదని తెలిసింది. దాంతో ప్రస్తుతానికి ఈ ప్రతిపాదలకు బ్రేక్ పడినట్టు సాక్షాత్తూ రైల్వే జీఎం వెల్లడించారు.

సివరేజీ నిర్వహణ బంద్

(5వ పేజీ తరువాయి)

నేపథ్యంలో మరో రెండు నెలల పాటు కొనసాగించారు. నవంబర్, డిసెంబర్, జనవరి నెలకు వాహనాల బిల్లులను పెండింగ్ పెడుతూ అధికారులు వచ్చారు. సంస్థలో ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా వాయిదా వేస్తూ వచ్చారు.

కొత్త ఎస్ఎస్ఆర్ ప్రకారమే చెల్లించాలి..

దళితబంధు పథకంలో భాగంగా మూడు నెలల క్రితం 160 వరకు సిల్ట్ కార్టింగ్ (పూడికతీత వ్యర్థాల రవాణా) వాహనాలను ప్రవేశ పెట్టారు. దీంతో ఒక్కో జెట్టింగ్, మినీ ఎయిర్ టెక్ వాహనానికి రూ.40వేలు తగ్గిస్తామని, పూడిక తీత వ్యర్థాల రవాణా చేయొద్దని వాటర్ బోర్డు అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో జరిగిన చర్చల్లో 2010లో జరిగిన ఒప్పంద ప్రకారమే బిల్లులు ఇస్తామని జలమండలి, కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లులు చెల్లించాలని సీవర్ క్లీనింగ్ మెషిన్స్ ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే వారు వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. బిల్లులు చెల్లించే వరకూ పూడిక తీత పనులు చేపట్టబోమని, బిల్లులో కోతలు పెడితే కుదరదని సీవర్ క్లీనింగ్ మెషిన్స్ ఓనర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. మొత్తంగా కొన్నిచోట్ల పూడికతీత పనులపై వీరి ప్రభావం పడుతోంది. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు విధుల్లోకి చేరబోమని అసోసియేషన్ నేతలు స్పష్టంగా చెబుతుండగా.. అధికారుల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. ఒక్కరోజు సివరేజీ నిర్వహణ సక్రమంగా లేకుంటే రోడ్లు అధ్వానంగా మారతాయి. పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు తమ వాహనాలు విధుల్లో చేరవని అసోసియేషన్ నేతలు గౌస్, శ్రీధర్, విజయ్ కుమార్, చింతల రాజలింగం, కల్పన, వేణుగోపాల్, నరేష్ ప్రకటించారు.

మధ్యంతర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు

మరి కొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల నగారా మోగనున్న తరుణంలో గురువారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజాకర్షక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని కొందరు, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, దేశాభివృద్ధే ఏకైక ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందంటూ మరికొందరు అభిప్రాయపడ్డారు.

\- సికింద్రాబాద్, పద్మారావునగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి)

ప్రజాకర్షక బడ్జెట్..



ఇది ఎలక్షన్, ప్రజాకర్షక బడ్జెట్. వేతన జీవులు, వ్యాపారస్తులు, మధ్యతరగతి ప్రజలకు ఊరట నిచ్చే విధంగా 7లక్షల వరకు పన్ను మినహాయింపు నివ్వడం స్వాగతించదగిన విషయం. ఇది వ్యాపార అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుంది.

\- వై.సంజీవకుమార్, స్కై-ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు

వందేభారత్ రైళ్ల అభివృద్ధి అభినందనీయం..



ఏడు లక్షల వరకు పన్ను మినహాయింపు వ్యాపారస్తులకు ఊరట. రైల్వే అభివృద్ధి దిశగా చేపడుతున్న చర్యల్లో భాగంగా త్వరితగతిన గమ్యం చేరుకోవడానికి దోహదపడే వందేభారత్ రైళ్ల అభివృద్ధికి 40వేల బోగీలను వందేభారత్ రైళ్ల కోసం ఆధునీకరించడం, పీ.ఎం.గతిశక్తిలో భాగంగా ఎకనమిక్, లాజిస్టిక్ కారిడార్స్ ఏర్పాటు అభినందనీయం.

\- మామిడి బాలరెడ్డి, చైర్మన్, ఎం.బీ.ఆర్ గ్రూప్ ఆఫ్ ఇండ్రస్టీస్

యువతకు ప్రాధాన్యం

గ్రామాణ ప్రాంతాల్లో సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు ప్రాధాన్యత నివ్వడంతో పాటుగా గ్రామీణ, పట్టణ పరిధిలోని యువత వ్యాపార, ఉపాధి అవకాశాల మేరకు స్టార్టప్‌లకు 43వేల కోట్లు కేటాయిండం, గ్రీన్ ఎనర్జీ దిశగా ఎలక్ట్రిక్ వాహనాల పెంపుదల కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ఉత్పత్తి, చార్జింగ్ వ్యవస్థపై దృష్టిసారిండం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం అభినందనీయం.

\- ఎస్ఎస్ఆర్ మూర్తి, లీడింగ్ హైకోర్టు న్యాయవాది

క్రీడలకు ప్రాధాన్యమివ్వడం హర్షణీయం



మునుపెన్నడూ లేని విధంగా ప్రస్తుత కేంద్ర ప్రభు త్వం క్రీడలకు ప్రాధాన్యతనివ్వడం హర్షణీయం. ఖేల్ ఇండియా, ఫిట్ ఇండియా నినాదంతో మోదీ సర్కారు దేశ వ్యాప్తంగా క్రీడా వ్యాప్తికి కృషి చేస్తుండడం గొప్ప విషయం. క్రీడాకారులకు అండగా ఉండడమే కాకుండా, దేహదారుఢ్యానికి ప్రాధాన్యతనివ్వాలంటూ యువతను ప్రోత్సహించడం వల్ల సత్ఫలితాలు వస్తాయి. దేశంలోని క్రీడా మైదానాలలో వసతులు పెంచడంతోపాటు, క్రీడాకారులను అన్ని విధాలుగా వెన్ను తట్టడం శుభపరిణామం.

\- రాగీరు ప్రభుకుమార్‌గౌడ్, మాస్టర్ అథ్లెట్

ఆదాయ పన్ను పరిమితి పెంచాల్సింది



ఆదాయ పన్ను పరిమితి మరింత పెంచాల్సింది. కనీసం పది లక్షలు చేసి ఉంటే ప్రజలు హర్షించేవారు. రైతులకు పీఎం కిసాన్ యోజన కింద ఇస్తున్న 6 వేల రూపాయలను 9వేలకు పెంచుతామని గతంలో ప్రకటించారు. అయితే తాజాగా దీని ఊసు కూడా లేకపోవడం విచారకరం. రైతుల పక్షపాతిగా చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించడం గమనార్హం.

\- వల్లారపు శ్రీనివాస్, సికింద్రాబాద్ టీడీపీ ఇన్‌చార్జి, గ్రేటర్ హైదరాబాద్ టీడీపీ ఉపాధ్యక్షుడు

రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధ్యతారాహిత్యమే

● టీటీఐ ఏసీపీ జి.శంకర్‌రాజు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శంకర్‌రాజు తదితరులు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం అదృష్టమని కానీ రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధ్యతారాహిత్యమని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (టీటీఐ) ఏసీపీ జి.శంకర్ రాజు అన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా ఎస్పీ రోడ్డులోని కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్‌ఫేర్‌లో సిబ్బందికి రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్‌ను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కలిగించారు. అనంతరం రోడ్డు భద్రతపై పోస్టర్లను కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్‌ఫేర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్‌రాజు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపినందుకు రూ.10వేల జరిమానా లేదా ఆరు నెలల జైలుశిక్ష ఉంటుందన్నారు. 2023లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 18వేల మందికి వారి భార్యా, తల్లిదండ్రుల సమక్షంలో బేగంపేటలోని టీటీఐ వీడియోల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కాలేజ్ ఆఫ్ ఏయిర్ వార్‌ఫేర్ కమాండెంట్ ఏయిర్ మార్షల్ పీ.ఎస్. వడోద్కర్, మహంకాళి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉపశంకర్, ఆర్ఎస్ఐ శ్రీధర్, కృష్ణ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌కు ఆదరణ పెరిగింది

● కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్

బోయినపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): కొన్ని సంవత్సరాలుగా మనదేశంలో ఫుట్‌బాల్‌కు మంచి ఆదరణ పెరిగిందని అత్యంత ప్రజాదరణ పొందిన ఈ క్రీడ పునర్వైభవం పొందేందుకు యూనిటీ స్పోర్ట్స్ అకాడమీ చేస్తున్న కృషి అభినందనీయమని కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. యూనిటీ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుమలగిరి ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో సీఎం కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు జరుగుతున్నాయి. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జంపన ప్రతాప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయినపల్లి కంటోన్మెంట్ అసోసియేషన్ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ నెలలో బోయినపల్లి ప్లే గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున క్రీడలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో ఫుట్‌బాల్ క్రీడాకారులు అలింఖాన్, రేమండ్, హార్వర్డ్, మైఖేల్ అబ్రహాం, సాదిక్ హుస్సేన్ పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలి



మొక్కులు తీర్చుకోవడానికి ఆలయానికి వస్తున్న మహిళా భక్తులు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించే విధంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వాసవీ మహిళా విభాగం నాయకురాలు విజయలక్ష్మి పేర్కొన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని శ్రీనల్ల పోచమ్మ ఆలయంలో ఆలయ నిర్వాహకుడు డీబీ దేవేందర్ ఆధ్వర్యంలో వాసవీ వనిత మహిళా సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరినీ అమ్మవారు చల్లగా చూడాలని కోరుతూ 108 కళశాలతో శాఖా పోసి పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి కుటుంబంలో అందరిని చల్లగా ఆరోగ్యంగా ఐశ్వర్యంతో జీవించేలా అమ్మవారు కరుణించాలని కోరారు. ఈ సందర్భంగా వాసవీ వనిత మహిళా సంఘం తరఫున ప్రతినిధిగా విజయలక్ష్మి, ఆలయ నిర్వాహకుడు దేవేందర్ దంపతులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అధికారులను ఆదేశించారు. గురువారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఖండోజీబజార్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో కొత్త సీసీరోడ్, కమ్యూనిటీహాల్, ఎస్ఎస్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పోల్స్ డ్రైనేజ్ పైప్‌లైన్‌లకు సంబంధించిన సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం నల్లగుట్టకు చెందిన బీఆర్ఎస్ రాంగోపాల్‌పేట్ డివిజన్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ యాసిన్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యాసిన్ ఇంటికి వెళ్లి ఆయన యోగక్షేమాలు తెలుసుకుని ఆయన కుటుంబీకులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, ఉజ్జయిని మహంకాళి దేవస్థానం ధర్మకర్త అరుణ్‌భట్, బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి అంజనేయులు, నాయకులు దాస్, ప్రశాంత్‌సింగ్, కిషోర్ పాల్గొన్నారు.

రిపబ్లిక్ డేలో బెస్ట్‌కేడెట్స్‌కు సత్కారం



ఎం.శ్రీకాంత్, కెడెట్ ఎన్.ధీరజ్‌లను సత్కరిస్తున్న కమోడర్ వీఎం.రెడ్డి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ డే క్యాంప్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఎన్‌సీసీ డైరెక్టరేట్ మెరిసింది. 128 మంది కేడట్లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు. వారిని గురువారం సికింద్రాబాద్‌లోని ఎన్‌సీసీ డైరెక్టరేట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డీటీఈ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, ఎయిర్ కమోడర్ వీఎం.రెడ్డి సత్కరించారు. ఢిల్లీ కంటోన్మెంట్‌లోని కరియప్ప పరేడ్‌గ్రౌండ్‌లో నెలరోజుల పాటు రిపబ్లిక్‌డే క్యాంప్-2024 జరిగింది. జూనియర్ డివిజన్ కేడెట్లు ఎస్‌జీటీ ఎం.శ్రీకాంత్, కేడెట్ ఎన్.ధీరజ్ వరుసగా ఆర్మీ, నేవీలో ఆలిండియా బెస్ట్‌కేడెట్ టైటిళ్లు కైవసం చేసుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రదానం చేసిన బెస్ట్ కేడెట్ ట్రోఫీ, కెన్‌ను వారు సొంతం చేసుకున్నారు. ఈక్వెస్ట్రియన్ ఈవెంట్‌లలో వివిధ విభాగాల్లో కేడెట్లు ఎస్.కె.రెహానా, ఎస్‌యుఓ చిత్రేష్‌రావు, సీపీఎల్ జి.రోహిత్ బంగారు పతకాలు గెలుచుకున్నారు. కేడెట్ ఎస్‌యూఓ ఆకాంక్ష భోంస్లే బెస్ట్ కేడెట్ ఆర్మీ సీనియర్ వింగ్ విభాగంలో రెండో స్థానంలో నిలిచారు. కేడెట్ మహి బల్దేవ్ డీజీఎస్‌సీసీ కమెండేషన్ కార్డు కైవసం చేసుకున్నారు.

వృద్ధుడి అదృశ్యం



అడ్డగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బస్సు కోసం ఎదురు చూస్తు న్న ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు ఎస్సై సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్‌కు చెందిన కుప్పు స్వామి(75) పది రోజుల క్రితం కీసరలో ఉంటున్న మనుమడు వేణు ఇంటికి వచ్చాడు. తిరిగి చందానగర్‌కు వెళ్లేందుకు మనుమడు తాతను సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న బస్టాప్‌లో బస్సు ఎక్కించాడు. చందానగర్‌లో వేణు భావ తాత కోసం బస్టాప్ వద్ద వేచి ఉన్నాడు. కొద్ది గంటల తర్వాత భావకు వేణు ఫోన్ చేసి తాత వచ్చాడా అని తెలుసుకున్నాడు. తాత ఇంకా రాలేదని చెప్పడంతో బంధువుల, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. తీరా తాత కనిపించకపోవడంతో గురువారం మిస్సింగ్ కేసు కింద గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

పెళ్లి సంబంధం కోసం వెళుతూ మృత్యు ఒడిలోకి

● టైరు పగిలి అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడిన ట్రాలీ ఆటో

● ప్రమాదంలో తండ్రి, కొడుకు అక్కడికక్కడే మృతి

● 11 మందికి గాయాలు

● సిద్దిపేట జిల్లాలో రాజీవ్ రహదారిపై ఘటన



సంఘటనా స్థలంలో మృతదేహాలు, టాటా ఏస్ వాహనం

చిన్నకోడూరు, ఫిబ్రవరి 1 : పెళ్లి సంబంధం మాట్లాడటానికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారుడు అక్కడిక్కడే మృతిచెందగా, మరో 11 మందికి తీవ్ర గాయాలైన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామ శివారులో రాజీవ్‌రహదారిపై గురువారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ యాప్రాల్‌లోని బాలాజీనగర్‌కు చెందిన మిరియాల శ్రీనివాస్(58) స్క్రాప్ (తుక్కు, ఇనుప సామాను) దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతనికి భార్య విజయ, కుమారులు హన్మంతరావు(30), రమేష్, ఓ కూతురు ఉన్నారు. గురువారం కూతురుకు పెళ్లి సంబంధం మాట్లాడటానికి కుటుంబసభ్యులు, బంధువులతో కలిసి ట్రాలీ ఆటో(టాటా ఏస్) వాహనంలో హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు బయలుదేరారు. వాహనాన్ని వీరభద్రం నడుపుతుండగా క్యాబిన్‌లో రమేష్ కూర్చున్నాడు. వెనుక ట్రాలీలో శ్రీనివాస్, విజయ, హన్మంతరావు, జ్యోతి, కృషాల్, తేజ, లక్ష్మణ్, సరిత, సాయి, పావని, బాబు ఉన్నారు. ఈ క్రమంలో సిద్దిపేట జిల్లాలోని చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామ శివారులోకి రాగానే అతివేగంగా వెళ్తు న్న వాహనం వెనక టైరు పగిలింది. దీనితో వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి మలుపు తిరిగి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆ టో ట్రాలీ శ్రీనివాస్, అతని కుమారుడు హన్మతంరావుపై పడటంతో త లకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న చిన్నకోడూరు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, వివరాలు సేకరించారు. శ్రీనివాస్, హన్మంతరావు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఓ ప్రై వేట్ వాహనంలో, గాయాలైన 11 మందిని చికిత్స నిమిత్తం 108లో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని సిద్దిపేట ఏసీపీ సురేందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్ పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పంచరత్న కీర్తనల పరిమళాలు నిత్యనూతనం

చిలకలగూడ, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి, శ్రీభక్త రామదాసు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గురువారం త్యాగరాజస్వామి 177వ ఆరాధన ఉత్సవాలు భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. నగరంలోని ప్రభుత్వ సంగీత కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న లెక్చరర్లు, విద్యార్థులు ఆయన స్వరపరచిన పంచరత్న కీర్తనలను గాత్ర, వాద్యాల ద్వారా త్యాగరాజస్వామి పట్ల ఉన్న భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. మెదట నాట రాగంలో జగదానందకారక కీర్తనతో ప్రారంభించి వరుసగా గౌళ రాగంలో దుడుకుగల, ఆరభిరాగంలో సాధించెనె మనసా, వరాళి రాగంలో కనకకన రుచిరా, చివరగా శ్రీరాగంలో ఎందరో మహానుభావులు అంటూ గాత్ర, వీణ, వయెలిన్, మృదంగాలపై నిర్వహించన గాత్ర, వాద్యగోష్టి శ్రవనానందంగా ఆకట్టుకుంది. ముఖ్య అతిథి రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఉపసంచాలకులు రఘునందనరావు మాట్లాడుతూ త్యాగరాజస్వామి పంచరత్న కీర్తనల పరిమళాలు నిత్యనూతనమని ఎన్ని సంవత్సరాలైనా ఆ కీర్తనల మాధుర్యం తగ్గదని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వరలక్ష్మి, పాండురంగ మూతాలిక్, రమణాచారి, హరిప్రియ, దయాసాగర్, జయలక్ష్మి, ప్రశాంతకుమార్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్లకు అదనపు లోడ్ పెంచాలి

తిరుమలగిరి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పౌరుల డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా చేయాలని కంటోన్మెంట్ బోర్డ్ ఏడో వార్డ్ మాజీ సభ్యుడు ప్యారసాని శ్యామ్‌కుమార్ గురువారం విద్యుత్ అధికారులను కోరారు. ఎస్‌బీహెచ్ కాలనీ పార్క్ వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్, ఇన్ఫాంట్రీ జీజస్ కాలనీ చర్చ్ వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్‌లకు పౌరుల డిమాండ్ మేరకు అదనపు లోడ్ పెంచుతూ వార్డ్ 7లోని వివిధ ప్రాంతాల్లో తుప్పు పట్టిన పోల్స్‌ను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఓపీఎస్ సర్కిల్ సికింద్రాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవికుమార్, లాల్‌బజార్ సహాయ డివిజనల్ ఇంజనీర్ రామాచారిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు.

హైదరాబాద్‌కు చేరుకున్న అయోధ్య పూజారులు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో విశ్వ ప్రసన్న తీర్థ స్వామి ఆధ్వర్యంలో బాల రామచంద్రస్వామి మండల పూజా మహోత్సవంలో సికింద్రాబాద్ తుకారాంగేట్‌కు చెందిన జోషి రాఘవేంద్ర పాల్గొని తిరిగి గురువారం పూజారుల బృందం హైదరాబాద్ చేరుకున్నారు. ఇరవై రోజుల పాటు అయోధ్యలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన పూజారులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మంగళ వాయిద్యాలతో బాల రామచంద్ర స్వామి దర్శనం అయోధ్య శ్రీరామ ట్రస్ట్ వారిచే విశేష పట్టు వస్త్ర సత్కార సేవా కార్యక్రమాలు నిర్వహించామని జోషి తెలిపారు.

పాల బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లించాలి



● పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు కోటగిరి నాగేశ్వర్‌రావు

తార్నాక, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం పాడి రైతులకు పాల బిల్లులను జాప్యం చేయకుండా ఎప్పటికప్పుడు చెల్లించాలని విజయా డెయిరీ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు కోటగిరి నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు గురువారం లాలాపేట్‌లోని విజయా డెయిరీ ఆవరణలో పత్రికా ప్రకటనను విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో, పాడి రైతులు సహకార సంఘం సభ్యులను పాల బిల్లులు చెల్లించాలని ఒత్తిడి చేయడంతో పాడి ఆవులను అమ్మి పాడి రైతులకు పాల బిల్లులను చెల్లించవలసిన దుస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, విజయా డెయిరీ ఎండీ చొరవ తీసుకుని 2నెలలకు ఒక్కసారి కాకుండా, గతంలో మాదిరిగా 15 రోజులకు ఒక్కసారి పాల బిల్లులను చెల్లించాలని కోరారు.

ఫ్లెక్సీలు చింపడం పిరికిపంద చర్య

సనత్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో శతచండీయాగం, మహాకుంభాభిషేకం సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చింపడం పిరికిపంద చర్య అని ఆ పార్టీ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఎల్లమ్మ తల్లి ఫ్లెక్సీలను చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సన్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నాయకులు అడ్డు, సలీంఖాన్, అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు కృష్ణకుమార్, రాజరాజేశ్వరి, సవిత పాల్గొన్నారు.

అవయవదానం



సనత్‌నగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్‌గా మారిన వ్యక్తి నుంచి కుటుంబ సభ్యుల అనుమతితో జీవన్‌దాన్ సభ్యులు అవయవాలను సేకరించారు. మంచిర్యాల చున్నంబట్టివాడకు చెందిన తిరుమలాచారి ముల్కోజు (43) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య రజితతో పాటు ఇద్దరు పిల్లలున్నారు. జనవరి 25న పని ప్రదేశంలో మొదటి అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు పడిపోయాడు. కుటుంబ సభ్యులు ముందుగా మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి, ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఐదు రోజుల పాటు చికిత్స అందించినా స్పందించకపోవడంతో వైద్యులు అతడిని బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ సభ్యులు తిరుమలాచారి కుటుంబ సభ్యులకు అవయవదానం గురించి అవగాహన కల్పించి, అవయవదానం కోసం ఒప్పించారు. 2 కిడ్నీలు, లివర్, గుండె, ఊపిరితిత్తి, 2 కార్నియాలను సేకరించారు.

వివాహిత ఆత్మహత్య

అమీర్‌పేట, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరు లేని సమయంలో జ్యోతి(31) అనే వివాహిత మహిళ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీజేజేఆర్‌నగర్-2లో బుధవారం రాత్రి 11గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవిరాజ్ తెలిపిన వివరాల ప్రకారం గంటబోయిన కృష్ణ, జ్యోతిలకు 13సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరిద్దరు కలిసి అద్దె రూంలో ఉంటున్నారు. జ్యోతి ఇళ్లల్లో పనిచేస్తుండగా కృష్ణ మాత్రం ఏ పని చేయకుండా తిరుగుతున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరుగుతుండేవి. కృష్ణ ఇంట్లో పూజా కార్యక్రమం ఉండడంతో అతని సోదరుడు భార్య పిల్లలతో కలిసి రెండు రోజుల క్రితం వచ్చి బుధవారం ఉదయం వెళ్లిపోయారు. పనులకు వెళ్లి వచ్చిన జ్యోతి భర్తతో గొడవ పడింది. సాయంత్రం 7గంటల ప్రాంతంలో ర్యాపిడో నడిపిస్తానని కృష్ణ ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కాగా సుమారు రాత్రి 11గంటల ప్రాంతంలో రూంలో నుంచి భారీ శబ్దం రావడం గమనించిన ఇంటి యజమాని సుధాకర్ వెళ్లి కిటికీలోంచి చూడగా జ్యోతి ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. దీంతో ఇరుగుపొరుగు సహకారంతో తలుపులు పగులగొట్టి జ్యోతిని కిందకు దించి 108 సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన 108 సిబ్బంది జ్యోతిని పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. వెంటనే ఇంటి యజమాని ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ టీంను రప్పించి విచారణ ప్రారంభించారు. కేసు నమోదు చేసిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాగా తన భావ నిత్యం వేధిస్తుండడం వల్లే తన సోదరి ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసుల ముందు వాపోయారు.